ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలిగించాలి

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

నర్సాపూర్, నవంబర్ 27: నర్సాపూర్ మున్సిపాలిటీలోని హైదరాబాద్- మెదక్, సంగారెడ్డి-తూప్రాన్ జాతీయ రహదారి ఫుట్‌పాత్‌పై ఆక్రమణలను తొలిగించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తెలిపారు. బుధవారం నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ అభివృద్ధి పనులపై సమీక్షించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణరావు, వైస్ చైర్మన్ నయీమొద్దీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజన్ మధుసూదన్ పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

నిజాంపేట, నవంబర్ 27: చల్మెడలోని శ్రీతిరుమలనాథ స్వామి ఆలయంలో తహసీల్దార్ సురేశ్‌కుమార్,ఏఎస్సై జైపాల్‌రెడ్డి సమక్షంలో హుండీ లెక్కింపును బుధవారం ఎండోమెంట్ అధికారులు నిర్వహించారు. మార్చి నుంచి నవంబర్ వరకు హుండీ లెక్కించగా రూ.80,644లు వచ్చినట్లు ఆలయ ఈవో రవికుమార్, ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి, డివిజినల్ ఇన్‌స్పెక్టర్ రంగారావు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రీతి, ఆలయ కమిటీ సభ్యులు కాకి రాజయ్య, బాజా రమేశ్, ఎల్లాగౌడ్, నారాయణ, అబ్బారెడ్డి, బాపురెడ్డి, పురోహితులు వెంకటరామ్మోహన్‌శర్మ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీల నిర్వహణ

శివ్వంపేట, నవంబర్ 27: శివ్వంపేటలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయిలో పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పెద్దగొట్టిముక్ల పాఠశాలకు చెందిన కే.శ్రీవల్లి మొదటి, శివ్వంపేట జడ్పీహెచ్ఎస్‌కు చెందిన రేవతి రెండో బహుమతి గెలుచుకున్నారని ఎంఈవో బుచ్యానాయక్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం బాలచంద్రం, సురేశ్, టీచర్లు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీపై అవగాహన అవసరం

శివ్వంపేట, నవంబర్ 27 : ఫిజియోథెరపీపై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్లు రమేశ్, వెంకటరమణ అన్నారు. బుధవారం శివ్వంపేట జడ్పీహెచ్ఎస్‌లో మండలంలోని హెచ్ఎంలకు నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆధ్వర్యంలో సెల్‌ఫోన్ వాడడంతో కలిగే వ్యాధులు, ఫిజియోథరపీతో ఎలా ఉపశమనం పొందవచ్చనే విషయాన్ని వివరించారు. .

చండికామాత ఆలయంలో చోరీ

శివ్వంపేట, నవంబర్ 27: మండలంలోని చండి గ్రామంలో చండికామాత ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఆలయంలోని హుండీని దొంగలించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన మియ్యడి అనిల్‌కు చెందిన ఆటోను కూడా దొంగలించి, పారిపోతుండగా గ్రామానికి చెందిన గువ్వల బాబు గమనించిన అడ్డగించాడు. దీంతో ఆటోను అక్కడే వదిలేసి పారిపోయారు.

శివ్వంపేట ఎస్సైగా మధుకర్‌రెడ్డి

శివ్వంపేట, నవంబర్ 27: శివ్వంపేట ఎస్సైగా చల్ల మధుకర్‌రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ నుంచి శివ్వంపేట పోలీస్‌స్టేషన్‌కు ఎస్సైగా బదిలీపై వచ్చారు.

యోగాతో శారీరక, మానసిక ధృడత్వం

వెల్దుర్తి, నవంబర్ 27: నిత్యం యోగా సాధనతో శారీరక, మానసిక దృఢత్వం, పరిపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని శ్రీ కృష్ణ అష్టాంగ యోగా గురువు కళింగరాజు అన్నారు. వెల్దుర్తిలో పదిరోజుల నుంచి జరుగుతున్న యోగా శిక్షణపై బైక్‌ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో యోగా శిక్షకులు శ్రీకాంత్, రమేశ్ చందర్, వీరేశం, మల్లేశంచారి, గణేశ్, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, బాలరాజు, గంగరాజు, కిష్టయ్య పాల్గొన్నారు.

1న వడ్డెర సంఘం సమావేశం

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 27: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డిసెంబర్ 1వ తేదీన రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు దుర్గ సాయిలు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★గౌడ్స్ మ్యారేజ్ బ్యూరో యందు పని చేయుటకు ఎంప్లాయిస్ కావలెను. కంప్యూటర్ ఆపరేటర్స్, టెలికాలర్స్ కావలెను. ఆఫీస్ అడ్రస్: మెదక్ రోడ్, సాయిరాం హాస్పిటల్ 4th ఫ్లోర్. జీతం: 6,000/- నుండి 8,000/- వరకు. కాంటాక్ట్ నెంబర్: 9666699765, 9550525975.
NT-Tirupathi
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చండీ యాగంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి దంపతులు

ప్రవచనాన్ని బోధిస్తున్న రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి

లోక కల్యాణం కోసం చండీయాగం

- మాధవానంద సరస్వతి స్వామి
- ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో చండీయాగం

మెదక్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): లోక కల్యాణం కోసం, విశేష కార్యసిద్ధి కోసం, సకల చరాచర జగత్తు సృష్టికి, స్థితికి, లయకు మూల కారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తోందని రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. బుధవారం హవేళీఘనపూర్ మండలం కూచన్‌పల్లిలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో చండీయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవానంద స్వామి భక్తులనుద్దేశించి ప్రవచనాలు బోధించారు. గతంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి దంపతులు సహస్ర యాగం, సుదర్శన యాగం నిర్వహించారని గుర్తుచేశారు.

చండీ యాగంతో దుర్భిక్షం ఉండదు: ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

చండీ యాగంతో దుర్భిక్షం ఉండదని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి అన్నారు. లోక కల్యాణం, సర్వజనుల హితం కోసం పరబ్రహ్మ స్వరూపిణి చండికా పరమేశ్వరులను పూజించాలన్నారు. కలియుగంలో చండీ పారాయణకు మించిన శక్తిమంతమైన ఫలసాధనం మరొకటి లేదని శాస్త్రవచనం చెబుతున్నదన్నారు. ఇహ పర సాధనకు చండీ హోమం ఉత్తమమని, ఏడు వందల మంత్రాలతో కూడిన చండీ సప్తశతిని పారాయణ చేసి, హోమం నిర్వహించడమే చండీ హోమమన్నారు. దేశోపద్రవాలు శాంతించడానికి, గ్రహాల అనుకూలతకు, భయబీతులు పోవడానికి, శత్రు సంహారానికి, శత్రువులపై విజయం సాధించడానికి చండీ యాగం చేస్తారని గుర్తుచేశారు. కార్యక్రమానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చిలుముల హన్మంతరెడ్డి, హవేళీఘనపూర్ మాజీ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, కౌన్సిలర్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, ప్రముఖ న్యాయవాది ప్రతాప్‌రెడ్డి, మదన్‌మోహన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు లింగారెడ్డి, ప్రభురెడ్డి, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

ముగిసిన రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

- బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి విజేత శివాన్స్
- బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి విజేత కృణాళిక
- జాతీయస్థాయి పోటీలకు 10 మంది ఎంపిక
- పతకాలు అందజేసిన అదనపు కలెక్టర్ నగేశ్

విజేతలకు పతకాలు అందజేస్తున్న అదనపు కలెక్టర్

తలపడుగున్న హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా జట్లు

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 27: జిల్లా కేంద్రంలోని పీఎన్ఆర్ ఇండోర్ స్టేడియంలో రెండు రోజులుగా జరుగుతున్న ఎస్‌జీఎఫ్ 68వ రాష్ట్ర స్థాయి అండర్-14 బాలబాలికల షటిల్ బ్యాడ్మింటన్ ఫైనల్ పోటీలు బుధవారం జరిగాయి. బాలుర విభాగంలో హైదరాబాద్‌కు చెందిన శివాన్స్ మొదటి స్థానం, రంగారెడ్డి జిల్లాకు చెందిన హృశికేత్ రెండో స్థానంలో నిలిచారు. బాలికల విభాగంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన కృణాళిక మొదటి, ద్వితీయ స్థానంలో యాశిక నిలిచింది. బాలుర విభాగం నుంచి ఐదుగురు, బాలికల విభాగం నుంచి ఐదుగురు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి: అదనపు కలెక్టర్ నగేశ్

పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఏదైనా సాధించవచ్చని అదనపు కలెక్టర్ నగేశ్ అన్నారు. ఎస్‌జీఎఫ్ 68వ రాష్ట్ర స్థాయి అండర్-14 బాలబాలికల షటిల్ బ్యాడ్మింటన్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు అవసరమన్నారు. క్రీడలు కెరీర్‌లో పునాదుల్లా ఉపయోగపడుతుయన్నారు. నైపుణ్యతను ప్రదర్శిస్తే జీవితంలో నిలదొక్కుంటారన్నారు. క్రీడాకారులకు ముఖ్యంగా క్రమశిక్షణ అవసరమని, అది అలవర్చుకున్నప్పుడు పట్టుదల పెరుగుతుందని, అదే గెలుపునకు దోహదపడుతుందన్నారు. రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి రమేశ్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వినోద్‌కుమార్, రిఫరీ సత్యారావు, వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, మాధవరెడ్డి, శ్రీనివాస్‌రావు, దేవేందర్‌రెడ్డి, శ్యామ్, రవీందర్, రూపేశ్, మధు, రాజేందర్, శీతల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కొల్చారం సాంఘిక సంక్షేమ గురుకులంలో కూరగాయలను పరిశీలిస్తున్న ఆర్డీవో మహిపాల్

నర్సాపూర్ బాలికల గిరిజన గురుకుల హాస్టల్‌లో విద్యార్థిని పరిశీలిస్తున్న డిప్యూటీ డీహెంహెచ్‌వో సృజన

అల్లాదుర్గంలో విద్యార్థులకు అందించే కూరగాయలను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి కరుణాకర్

కొల్చారం, నవంబర్ 27: గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ ఆదేశించారు. బుధవారం కొల్చారంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలోని వంట గది వసతులు, కూరగాయల నిల్వ గదిని పరిశీలించారు. విద్యార్థులకు శుభ్రమైన భోజనం అందించాలని ప్రిన్సిపాల్ సత్యవతికి ఆదేశించారు. మరుగు దొడ్డును పరిశీలించి వాటికి డోర్లు బిగించాలన్నారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు ఉండటాన్ని గమనించి, వెంటనే తొలిగించాలని ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి అక్కడ సమగ్ర సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. తప్పులేకుండా వివరాలు పొందుపర్చాలని ఆపరేటర్లకు సూచించారు. ఆర్డీవోతో తహసీల్దార్ గఫర్‌మియా, ఎంపీడీవో కృష్ణవేణి, ఆర్ఐ ప్రభాకర్, పంచాయతీ సెక్రెటరీ అంజయ్య ఉన్నారు.

అల్లాదుర్గంలో..

అల్లాదుర్గం, నవంబర్ 27: విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని మండల ప్రత్యేక అధికారి కరుణాకర్ సూచించారు. అల్లాదుర్గంలోని కేజీబీవీ, బీసీ బాలికల హాస్టల్, ఎస్సీ బాలుర హాస్టల్‌ను తనిఖీ చేశారు. మూత్రశాలలు, వంటగదులు, కూరగాయల నిల్వ గది, విద్యార్థులకు కోసం వండిన వంటను ఆయన పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. వంటల్లో నాణ్యత, శుభ్రత పాటించాలని అన్నారు. ఆయనతో ఎంపీడీవో చంద్రశేఖర్, సూపరింటెండెంట్ శంకర్, ఎంపీవో లింగప్ప, పంచాయతీ కార్యదర్శి లింగప్ప తదితరులు ఉన్నారు.

పెద్దశంకరంపేట: కస్తూర్బాలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా అధికారి సర్ధార్‌సింగ్

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట, నవంబర్ 27: వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అధికారి సర్ధార్‌సింగ్ అన్నారు. కేజీబీవీ, బీసీ బాలుర వసతి గృహం, పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీ చేశారు. కేజీబీవీలో వంట గదిలో పరిశుభ్రత పాటించాలని, తాజా కూరగాయలతో వంట చేయాలని సూచించారు. ఆయనతో ఎంఈవో వెంకటేశం, ఎంపీడీవో రఫీ కున్సీసా, ప్రిన్సిపాల్ విజయ తదితరులున్నారు.

విద్యార్థినుల ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలి

నర్సాపూర్, నవంబర్ 27: హాస్టళ్లలోని విద్యార్థినుల ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని డిప్యూటీ డీహెంహెచ్‌వో డాక్టర్ సృజన సూచించారు. మండలంలోని కేజీబీవీలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ శిబిరంలో రెడ్డిపల్లి పీహెచ్‌సీ వైద్యులు విద్యార్థులకు పరీక్షలను చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, రుతు సమస్యలు, సీజనల్ వ్యాధులు వంటి వివిధ అంశాలపై సిబ్బందికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం నర్సాపూర్‌లో బాలికల గిరిజన గురుకుల హాస్టల్‌ను సందర్శించి పరిసరాలు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆమె వెంట వైద్యులు ఫౌజియా, స్వప్న, కృష్ణకుమార్, పద్మావతి, సాహిత్య, సూపర్‌వైజర్లు, సిబ్బంది ఉన్నారు.

అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద

మెదక్ అర్బన్, నవంబర్ 27: జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీశారద అన్నారు. బుధవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి జితేందర్ అన్నారు. బుధవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కేజీబీవీలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. డీసీపీవో కరుణశీల, మెదక్ టౌన్ సీఐ నాగరాజు పాల్గొన్నారు.

చిన్నారిని హత్య చేసిన వ్యక్తికి జీవిత ఖైదు

- రూ.20వేల జరిమానా విధించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీశారద
- వివరాలు వెల్లడించిన ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, నవంబర్ 27: చిన్నారిని హత్య చేసిన వ్యక్తికి జీవిత ఖైదుతో పాటు రూ.20 వేల జరిమానాను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీశారద విధించినట్లు ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. టేక్మాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాల్వంచ గ్రామానికి చెందిన సావిత్రి వివిధాల కారణంగా తన భర్తను వదిలేసి, అదే గ్రామానికి చెందిన బర్ల రమణయ్యను రెండో వివాహం చేసుకున్నది. మొదటి భర్తతో ఆమెకు ఒక పాప వర్షిణి(3) పుట్టింది. వర్షిణి ఆరోగ్యం బాగాలేక (30-11-2021) టేక్మాల్ దవాఖానకు చెకప్‌కు వెళ్లారు. ఆ తర్వాత రమణయ్య ఆమెను వేరే బైక్‌పై ఇంటికి పంపించాడు. వర్షిణిని మధ్యాహ్న సమయంలో తన భుజాలపై ఎత్తుకొచ్చి చాపపై పడుకోబెట్టాడు. పాపకు ఏమైందని అడగగా వర్షిణి వాంతులు చేసుకుని మృతి చెందిందని చెప్పాడు. వర్షిణిని చూడగా కడుపుపై, మెడ చుట్టూ, వీపుపై కమిలిన గాయాలు కనబడ్డాయి. తనకు ఈ బిడ్డ పుట్టలేదని ఈర్ష్యతో గతంలోనూ రమణయ్య, వర్షిణిని తీవ్రంగా కొట్టేవాడు. రమణయ్యను చూడగానే పాప భయపడేది. వర్షిణిని రమణయ్యే కొట్టి చంపాడని, తన భర్తపై చట్టరీతా చర్య తీసుకోవాలని సావిత్రి ఫిర్యాదు చేసింది. ఆ నేరాన్ని విచారించి టేక్మాల్ పోలీసులు కేసు నమోదు చేసి, సాక్ష్యాధారాలను కోర్టుకు నివేదించారు. పూర్తి సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమణయ్యను నేరస్తుడిగా పరిగణించి, జీవిత ఖైదుతో పాటు రూ. 20 వేల జరిమానా విధించినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడికి శిక్షపడేలా వాదనలు వినిపించిన జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫజల్ ఆహ్మద్, ఇన్వెస్టిగేషన్, లైజనింగ్ అధికారులను ఎస్పీ అభినందించారు.

సర్వశిక్షా ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలి

నిరసన తెలుపుతున్న టీఎస్‌యూటీఎఫ్ సభ్యులు

నర్సాపూర్, నవంబర్ 27: కేజీబీవీ, అర్బన్ రెసిన్షియల్ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నర్సాపూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు రవి, గంగాధర్, వస్రం డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో కేజీబీవీ చిప్పల్‌తుర్తి పాఠశాల వద్ద నల్ల బ్యాడ్జీలు, ప్లకార్డులు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

కేజీబీవీ ఎదుట ఉపాధ్యాయుల నిరసన

ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రవి మాట్లాడుతూ ఉద్యోగులకు చాలిచాలని జీతాలతో జీవితాలు గడుపడం రోజురోజుకి భారమవుతుందని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పని భారం ఎక్కువ అవుతున్న జీతాలు పెరగడం లేదని ఉపాధ్యాయులు వాపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ వేతనంతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని, ఉపాధ్యాయులు శ్రమ దోపిడికి గురవుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైన ప్రభుత్వం ఉపాధ్యాయుల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. నాయకులు గంగాధర్, వసురాం, కేజీబీవీ రాష్ట్ర కమిటీ సభ్యులు సుహాసిని, పాఠశాల ప్రత్యేక అధికారి శ్వేత, ఉపాధ్యాయులు సరిత, శ్రీలత పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు చర్యలు: ఎస్పీ

పెద్దశంకరంపేటలో..

కానిస్టేబుల్ మృతదేహానికి ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి నివాళి

పెద్దశంకరంపేట, నవంబర్ 27: జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దశంకరంపేట పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. నేరాలకు సంబంధించిన కేసులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. డిసెంబర్ 14న లోక్ అదాలత్ నిర్వహించనున్నారని, పలువురు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయనతో మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, ఎస్ఐ శంకర్ ఉన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు నివాళి

రేగోడ్, నవంబర్ 27: అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన రేగోడ్ గ్రామంలో జరిగింది. కొద్ది రోజులుగా హెడ్ కానిస్టేబుల్ వీరన్న ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానలో చికిత్సపొందుతూ పరిస్థితి విషమించి బుధవారం మృతిచెందాడు. విషయం తెలిసిన ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్న కుమార్, ఇంటిలీజన్స్ అడిషనల్ ఎస్పీ విశ్వప్రసాద్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి కానిస్టేబుల్ మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు పరామర్శించి శాఖ పరమైన నగదును భార్య బుజ్జమ్మకు అందజేశారు. పెద్ద కుమారుడు నరేశ్ పోలీస్ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. చిన్న కుమారుడు ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. వీరన్నకు చిన్ననాటి నుంచి నాటకాలపై ఆసక్తి ఉండేది. బ్రహ్మంగారి జీవిత చరిత్ర నాటకంలో పలు పాత్రల్లో తనదైన శైలిలో నటించారు. పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్, రేగోడ్ ఎస్సై పోచయ్య, మండల నాయకులు నివాళులర్పించారు.

డీఆర్డీవోగా భుజంగరావు బాధ్యతల స్వీకరణ

కలెక్టర్‌ను కలిసిన డీఆర్‌వో భుజంగరావు

మెదక్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): జిల్లా రెవెన్యూ డివిజినల్ అధికారిగా నియామకమైన భుజంగరావు కలెక్టర్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీల్లో భాగంగా మెదక్ జిల్లా డీఆర్డీవోగా ప్రభుత్వం నియమించిందన్నారు. రెవెన్యూ సంబంధిత అంశాలపై కలెక్టర్, అదనపు కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయంతో పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు. అదనపు కలెక్టర్ నగేశ్, ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్‌రెడ్డి, నర్సాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ అభినందించారు.

సాఫ్ట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం

నర్సాపూర్, నవంబర్ 27: నర్సాపూర్‌లోని గురుకుల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాసాయిపేట్‌లో జరిగిన డిస్ట్రిక్ లెవల్ సెలక్షన్‌లో నర్సాపూర్ గురుకుల విద్యార్థులు 8 మంది రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారన్నారు. డిసెంబర్‌లో నిర్మల్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కిశోర్, పీడీ లక్ష్మణ్, పీఈటీ రాజు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలి

-డీఈవో రాధాకిషన్

పాఠశాల బయట ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 27: జిల్లా కేంద్రంలోని వెస్లీ ఉన్నత పాఠశాలలో ఈనెల 29, 30వ తేదీల్లో నిర్వహించే జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలని డీఈవో రాధాకిషన్ పేర్కొన్నారు. బుధవారం పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణకు 16 కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. సుస్థిర భవిష్యత్తు కోసం శాస్త్ర సాంకేతిక (ఉప అంశాలు), ఆహారం, ఆరోగ్యం-పరిశుభ్రత), రవాణా కమ్యూనికేషన్, సహజ వ్యవసాయం, విత్తుల నిర్వహణ, గణిత నమూనాలు, గణన ఆలోచన) వ్యర్థాల నిర్వహణ, వనరుల నిర్వహణలపై ప్రదర్శన నిర్వహించబడుతుందన్నారు. ఒక్కో అంశంలో జూనియర్ విభాగంలో 6, 7, 8 తరగతుల విద్యార్థులు, సీనియర్ విభాగంలో 9, 10వ తరగతి విద్యార్థుల ఎగ్జిబిట్లు ప్రదర్శిస్తారన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో ఎంపికైన 36 ఇన్స్‌ఫైర్ ప్రాజెక్టుల విద్యార్థులు పాల్గొంటారన్నారు. డీఈవో వెంట జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శనమూర్తి, ఎంఈవో నీలకంఠం ఉన్నారు.

నేడు జిల్లాస్థాయి చెకుముకి పోటీలు

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను ఈనెల 28న నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి దేవ్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే మండలస్థాయిలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టెస్ట్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు జిల్లాస్థాయి టెస్ట్‌కు గైడ్ టీచర్‌తో హాజరు కావాలని సూచించారు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారు డిసెంబర్ 14, 15, 16వ తేదీల్లో ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌కు హాజరు కావాల్సి ఉంటుందన్నారు.

కారు అదుపు తప్పి తండ్రీకొ